క్లుప్తంగా

సైకిళ్లపై కాశీ యాత్రకు ..



జెండా ఊపి యాత్రను ప్రారంభిస్తున్న గురుస్వామి తవుడు బాబు

తగరపువలస: సంగివలస ముగ్గురు అమ్మవార్ల ఆలయం నుంచి శనివారం ఉదయం ఐదుగురు శివస్వాములు సైకిళ్లపై కాశీ యాత్రకు బయలుదేరి వెళ్లారు. వీరిలో నగరంలోని బర్మా కాలనీ ఏఎస్ఆర్ నగర్‌కు చెందిన అర్చకుడు కొత్తలంక శేషగిరి, రేసపువానిపాలేనికి చెందిన వేమల రమణారెడ్డి, చిట్టివలసకు చెందిన గుడ్ల నరసింహారెడ్డి, బోర వెంకట అప్పలనాయుడు(బుజ్జి), భీమిలి బ్యాంకు కాలనీకి చెందిన దారపు సత్తిబాబు ఉన్నారు. వీరంతా 15 రోజుల పాటు ప్రయాణించి కాశీ విశ్వేశ్వరుని దర్శించుకోనున్నారు.

స్టీలు పాత్రలు వితరణ

తగరపువలస: భీమిలి నీడీ వెల్ఫేర్ సంస్థకు శనివారం అనకాపల్లికి చెందిన జనసేన నాయకుడు పరుచూరి భాస్కరరావు రూ.20వేల విలువైన పాత్రలు అందించారు. ఇటీవల తగరపువలస కూడలిలో నీడీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫుడ్ బ్యాంకును ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దీనికి ఇటీవల స్థానిక డీసీఆర్ వ్యాపారసంస్థ సేవారథాన్ని (వ్యాన్)అందించింది. అసోసియేషన్ అధ్యక్షుడు కైతపల్లి శ్రీనివాసరావు, వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు వెంపాడ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

గీతం డిగ్రీ, పీజీ కోర్సుల ప్రవేశానికి 9న కౌన్సెలింగ్

కొమ్మాది: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న డిగ్రీ, పీజీ కోర్సుల ప్రవేశానికి గానూ 9న గీతం విశాఖ ప్రాంగణంలో అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డీఎస్ రావు తెలిపారు. ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, లా, ఆర్కిటెక్చర్, మెడికల్, పారామెడికల్, నర్సింగ్, ఫార్మసీ వివిధ కోర్సులతో పాటు బీఎస్సీ, బీఏ, బీకాం వంటి డిగ్రీ కోర్సులకు ఈ అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు.

200 మందికి ఉచిత నేత్ర పరీక్షలు

పద్మనాభం: మండలంలోని రేవిడిలో శనివారం జరిగిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 200 మందికి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 12 మందికి క్యాటరాక్టు ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. ఈ శిబిరాన్ని సౌత్ ఇండియా క్షత్రియ పరిషత్ అధ్యక్షుడు పెదబాబు ప్రారంభించారు. ఈ శిబిరానికి శ్రీనివాస యువజన సేవా సంఘం తమ వంతు సహాయ సహకారాలు అందజేసింది. పెండేటి భూపతి రాజు గ్లోబల్ ఫౌండేషన్ వారు రేవిడి, పాండ్రంగి గ్రామాలను దత్తత తీసుకున్నారు. భీమునిపట్నం మాజీ ఎమ్మెల్యే ఆర్.ఎస్.డి.పి.అప్పలనరిసింహరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు కోన రమణ, పల్లి మహేష్, మజ్జి శంకర్, మరగడ అప్పారావు, మల్లపురెడ్డి సత్యనారాయణ, టీడీపీ నాయకుడు పాండ్రంగి అప్పలనాయుడు పాల్గొన్నారు.

గోపాలపట్నం, చంద్రనగర్ ప్రాంతవాసులకు శుభవార్త

తాటిచెట్లపాలెం: గోపాలపట్నం, చంద్రనగర్, సింహాచలం ప్రాంత ప్రజలకు వాల్తేర్ డివిజన్ శుభవార్త తెలిపింది. డీఆర్ఎం అనూప్‌కుమార్ సత్పతి అనితర కృషితో ఈ ప్రాంతంలో త్వరలోనే లిమిటెడ్ హైట్ సబ్‌వే ఏర్పాటుకానుంది. దీని ద్వారా సింహాచలం రైల్వేస్టేషన్‌కు అటు, ఇటు గ్రామాల ప్రజల కష్టాలు త్వరలోనే తీరనున్నాయి. ఈ ప్రాంతంలో గల లెవెల్ క్రాసింగ్ ఎప్పుడు మూసి ఉండడం, లేదా క్రాసింగ్స్ కింద నుంచి ట్రాక్స్ మీదుగా నిత్యం ప్రజలు రాకపోకలు సాగించడం జరుగుతుంది. దీనివల్ల అనేకసార్లు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయమై ఇప్పటికే స్థానికులు, ప్రజాప్రతినిధులు డీఆర్ఎంకు వినతులు సమర్పించారు. ప్రస్తుత డీఆర్ఎం అనూప్‌కుమార్ సత్పతి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ ప్రాజెక్టుకు వెంటనే మంజూరు చేయించారు. ఈస్ట్‌కోస్ట్‌రైల్వే ప్రధాన కార్యాలయం నుంచి అధికారికంగా ఈ ప్రాజెక్టుకు గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. ఈ వివరాలను ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సింహాచలం రైల్వే స్టేషన్ వద్ద గల ఎస్‌పీ-1,ఎస్ఎస్1 లెవెల్ క్రాసింగ్స్ వద్ద ఈ లిమిటెడ్ హైట్ సబ్‌వే రానుంది.

పేదల పాలిట పెన్నిధి వైఎస్సార్



అంబేడ్కరు కూడలిలో వైఎస్సార్ విగ్రహం వద్ద కార్పొరేటర్ పద్మ, ప్రభావతి



పద్మనాభం వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న లక్ష్మణరావు, ఎంపీపీ రాంబాబు



కల్లివానిపాలంలో నివాళులర్పిస్తున్న నాయకులు



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ఆనందపురం: పేదల సంక్షేమమే ధ్యేయంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన సాగించి రాష్ట్రాభివృద్ధికి దిశానిర్దేశం చేశారని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చెప్పారు. మండలంలోని వేములవలస జంక్షన్‌లో నిర్వహించిని వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అపర భగీరథుడుగా కీర్తించబడ్డారన్నారు. ప్రస్తుత సీఎం వైఎస్ జగన మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ తండ్రిని మించిన తనయుడిగా అందరి చేత మన్ననలను పొందుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ యూత్ కో-ఆర్డినేటర్ ముత్తంశెట్టి నందీష్, పార్టీ మండలాధ్యక్షుడు బంక సత్యం, జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, సహకార సంఘం అధ్యక్షుడు పాండ్రింకి అప్పారావు, పార్టీ సీయూసీ సభ్యుడు కాకర్లపూడి శ్రీకాంత్‌రాజు, వైస్ ఎంపీపీ పాండ్రింకి శ్రీను, దివ్యాంగుల జిల్లా విభాగం అధ్యక్షుడు కోరాడ అప్పలస్వామి నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

నీళ కుండీలు జంక్షన్‌లో...

కొంత్యాం పంచాయతీ నీళ్ల కుండీలు జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు పల్లా దుర్గ, నాయకులు కోరాడ వెంకటరమణారావు, కోరాడ ముసిలి నాయుడు, పినిశెట్టి సింహాచలం నాయుడు, గొలగాని కృష్ణ, రౌతు శ్రీను, షిణగం రాంబాబు, అక్కిరెడ్డి దేముడు, కోరాడ గిరిరాజు, గొంప అప్పలస్వామి పాల్గొన్నారు.

కల్లివానిపాలెంలో..

గంభీరం పంచాయతీ కల్లివానిపాలెంలో నాయకులు వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పాడ సూరిబాబు, బొట్టా రామకృష్ణ, ఉప్పాడ రామిరెడ్డి, కిల్లి కిరణ్, తెల్లాపు గోవింద్, కింతాడ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

రాజన్నకు ఘన నివాళి

భీమునిపట్నం: భీమిలిలోని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో శనివారం దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా మూడో వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు అల్లిపిల్లి నర్సింగరావు అధ్యక్షతన నాయకులు రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి లాంటి మహనీయ ముఖ్యమంత్రి, నాయకుడిని మళ్లీ చూడలేమన్నారు. 4వ కార్పొరేటర్ దౌలుపల్లి కొండబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, వాసుపల్లి కొండబాబు, గుండాసి మధునాయుడు, కదిరి ఎల్లాజి, ఎర్నింటి అచ్చిబాబు, వాసుపల్లి ఎల్లాజిరావు, బింగి హరికిరణ్‌రెడ్డి, కోంద్రు రామసూర్యుడు, ముక్కి కృష్ణ పాల్గొన్నారు.

తగరపువలస: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా వాడవాడలా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ప్రజలు ఆయన విగ్రహాల వద్ద ఘనంగా నివాళులు అర్పించి సేవా కార్యక్రమాలు చేపట్టారు. అంబేడ్కరు కూడలిలో ఒకటోవార్డు కార్పొరేటర్ అక్కరమాని పద్మ ఆధ్వర్యంలో కో ఆప్షన్ సభ్యురాలు కొప్పల ప్రభావతి, కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మిన రామలక్ష్మణ, వార్డు అధ్యక్షుడు జగుపల్లి ప్రసాద్, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, మాజీ కౌన్సిలర్లు జీవీ రమణ, కొప్పల రమేష్, చింతగుంట శివ, తమ్మిన కూర్మారావు, కుమిలి సూర్యనారాయణ, పందిరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

- రెండోవార్డు ఇంచార్జ్ శిల్లా సరళారాణి ఆధ్వర్యంలో బైపాస్‌రోడ్డు వద్ద వైఎస్సార్‌కు నివాళులు అర్పించారు. మాజీ కౌన్సిలర్ చేట్ల ఎల్లయ్యరెడ్డి, చిల్ల సూర్యనారాయణరెడ్డి, కంచుబోయిన వెంకటరావు, వంశీరెడ్డి, జగన్నాథ ఎల్లాజీ, చిల్ల ప్రమీల, చేట్ల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. చిల్లపేటలో రెండోవార్డు అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి, సరగడ శివాంజనేయరెడ్డి, ఆదినారాయణరెడ్డి వైఎస్సార్‌కు నివాళులర్పించారు.
- భీమిలి మండలం టి.నగరపాలెంలో సర్పంచ్ పాట్నూరు ఛాయాగౌతమి చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యురాలు పల్లా నీలిమ సన్యాసిరావు, నాయకులు బాయిన మంగరాజు, రాజగిరి రామచంద్రరావు, బంగారురాజు వైఎస్సార్‌కు నివాళులర్పించారు. రేఖవానిపాలెం పంచాయతీలో సర్పంచ్ సమ్మిడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ పీతల గంగ శ్రీను, మల్లేటి మహేష్, పి.పద్మ, ఎం.హరిశంకర్ వైఎస్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

పద్మనాభం: వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, ఎంపీపీ కంటుబోతు రాంబాబు, జడ్పీటీసీ సభ్యుడు సుంకర గిరిబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బుగత సత్యనారాయణ, సిరుగుడి ఆదినారాయణ, ఈర్ల ఈశ్వరరావు, చందక శ్రీను, అముజూరి అప్పారావు, పల్లి మహేష్, కోండ్రోతు శ్రీనివాసరావు, కోన రమణ, మజ్జి శంకర్, తుగరోతు అబద్ధం, తోనంగి అప్పలనాయుడు, కోన వెంకటబాల సింహాచలం, అవనాపు బంగారునాయుడు, కర్రి శ్రీను, తాలాడ పద్మనాభం, తాలాడ నరిసింహనాయుడు, మొకర అప్పలనాయుడు, బొలె అప్పలనాయుడు, గాడు అప్పలరాజు, సుంకర నారాయణరావు పాల్గొన్నారు.

తగరపువలస : వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి సందర్భంగా శనివారం సాయంత్రం సంగివలస వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి అక్కరమాని మంగరాజు 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సేవలను, సంక్షేమ పథకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లవలస వైఎస్సార్‌సీపీ సేవాదళ్ అధ్యక్షుడు చిల్ల హరి, అక్కరమాని నారాయణరావు, కరగాని రాజు, చొప్పా శ్రీను, తుపాకుల కనకరాజు, గంటా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

మధురవాడ: దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని మధురవాడలోని వివిధ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. మధురవాడ పీహెచ్‌సీ వద్దగల మహానేత విగ్రహానికి 7వ వార్డు అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోతిన శ్రీనివాసరావు కేక్ కట్ చేశారు. అనంతరం పీహెచ్‌సీ వద్ద యువ నాయకుడు జగ్గుపిల్లి నరేష్ ఏర్పాటు చేసిన పండ్లు, బ్రెడ్‌లు రోగులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో కల్చరల్ వింగ్ రీజినల్ ఇన్‌చార్జ్ వంకాయల మారుతీప్రసాద్, వార్డు సచివాలయాలు ఇన్‌చార్జ్ కుడితి రామారావు, బీసీ సెల్ అధ్యక్ష, కార్యదర్శులు బంగారు ప్రకాశ్, బెల్లాపు పాపారావు, పసుపులేటి గోపి, షరీఫ్, మహిళా నాయకులు చేకూరి రజని, తమ్మినేని వరలక్ష్మి, శ్రీదేవి, రమణమ్మ, జగ్గుపిల్లి నరేష్ పాల్గొన్నారు.

చంద్రంపాలెం బాపూజీ కళామందిరం వద్ద..

చంద్రంపాలెం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బాపూజీ కళామందిరం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మహానేతకు క్షీరాభిషేకం చేశారు. వార్డు అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పార్టీ సినియర్ నాయకుడు పిళ్లా లక్ష్మణ, వివిధ విభాగాలు నాయకులు పిళ్లా సూరిబాబు, పిళ్లా చంద్రశేఖర్, పీస రామారావు, పిళ్లా అప్పన్న, జగ్గుపిల్లి నరేష్, తమ్మినేని వరలక్ష్మి, జగ్గుపిల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌నగర్ జంక్షన్‌లో..

కొమ్మాది: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని వాడవాడలా వేడుకలు నిర్వహించారు. జీవీఎంసీ 8వ వార్డు సాగర్‌నగర్ జంక్షన్‌లో వార్డు అధ్యక్షుడు గుడ్లపోలిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లొడగల రామ్మోహన్, చెన్నాదాసు, ఉప్పలూరి గోపి, అల్లాడ ఉమామహేశ్వరరావు, రమణమూర్తి, నొడగల రాంబాబు పాల్గొన్నారు. జీవీఎంసీ 5వ వార్డు బోరవానిపాలెం వద్ద వార్డు ప్రధాన కార్యదర్శి ముచ్చురామారావు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు హనుమంతు, జేఎస్ రెడ్డి, సూరెడ్డి, శ్రీను, పరదేశి పాల్గొన్నారు.



జీరుపేటలో భవన నిర్మాణ కార్మికులకు పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సంగివలసలో చీరలు పంపిణీ చేస్తున్న మంగరాజు



మధురవాడ పీహెచ్‌సీ వద్ద రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న శ్రీనివాసరావు తదితరులు



సాగర్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



రేఖవానిపాలెంలో ..



చంద్రంపాలెం బాపూజీ కళామందిరం వద్ద ..



బోరవానిపాలెంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

రూ.3.15 కోట్లతో చెరువు అభివృద్ధి పనులు


కొమ్మాది: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలతో నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శనివారం జీవీఎంసీ 6వ వార్డులో రూ.3.15 కోట్లతో కొమ్మాది చెరువు అభివృద్ధి పనులకు, రూ.85 లక్షలతో కె1 కాలనీలో సామాజిక భవనం, దేవీ మెట్టలో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి జరుగుతోందన్నారు. సర్టిఫికెట్ నుంచి సంక్షేమ పథకాల వరకు నేరుగా లబ్ధిదారుల ఇంటికే చేరుతున్నాయన్నారు. గత పాలనలో వెనుకబడ్డ మధురవాడను నేటి పభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు. జిల్లాలో 98 వార్డుల్లో మధురవాడను మోడ్రన్ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక, జోనల్ కమీషనర్ కనకమహాలక్ష్మి, రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిల్లా సుజాత, 5,6,7వ వార్డు అధ్యక్షులు పోతిన హనుమంతు, బొట్టాఅప్పలరాజు, పోతిన శ్రీనివాసరావు, స్థానిక నాయకులు గాదె రోశిరెడ్డి, గుంటుబోయిన సంజీవ్‌యాదవ్, సియాద్రి కనకరాజు, పోతిన ఎల్లాజీ, రేణుక తదితరులు పాల్గొన్నారు.



కొమ్మాది చెరువు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

కంటి ఆరోగ్యంపై విద్యార్థులకు పోటీలు

మధురవాడ: విద్యార్థి దశ నుంచే కంటి ఆరోగ్యంపై అవగాహన ఉండాలని శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి ఇన్‌చార్జ్ డాక్టర్ ఉషా ఆత్మకూరి అన్నారు. మధురవాడ బ్రాంచ్ ఆధ్వర్యంలో మధురవాడ, పీఎంపాలెం, కొమ్మాది, మారికవలస పరిసర ప్రాంతాల్లో విద్యార్థులకు కంటి ఆరోగ్యంపై డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. కంటి వైద్య నిపుణులు సౌజన్య, శ్రావ్యలు మాట్లాడుతూ దైనందిన జీవితంలో కంప్యూటర్, టీవీలు వంటి వాటివలన తలెత్తే ఇబ్బందులు, వాటి ప్రభావం వలన కంటి ఆరోగ్యం ఎలా కాపాడుకోవాలో వివరించారు. విజేతలకు ఉషా ఆత్మకూరి, టీచర్ జయనరసింహాతో కలిసి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు, పీఆర్ జీఎంకె బంగారు రాజు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న శంకర్ ఫౌండేషన్ బ్రాంచ్ ఇన్‌చార్జ్ ఉషా ఆత్మకూరి

బీజామృతంపై అవగాహన

ఆనందపురం : బీజామృతంతో విత్తన శుద్ధి చేస్తే మొలక శాతం పెరుగుతుందని ప్రకృతి వ్యవసాయ సలహాదారు చక్రవర్తి చెప్పారు. మండలంలోని తర్లువాడలో శనివారం బీజామృతం తయారీపై డ్వాక్రా మహిళలకు శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రామారావు తదితరులు పాల్గొన్నారు.

వరి విత్తనాలను శద్ధి చేయాలి

పద్మనాభం : బీజామృతంతో వరి విత్తనాలను శుద్ధి చేయాలని హెచ్ఆర్ ఎన్ఎఫ్ఏ శ్రీనివాస్ చక్రవర్తి అన్నారు. మండలంలోని పొట్నూరులో మహిళా రైతులకు బీజామృతం తయారీ, బీజామృతంతో వరి విత్తనాలు శుద్ధి చేయడంపై శనివారం అవగాహన కల్పించారు.

స్టాఫ్ నర్స్ అదృశ్యం



లక్ష్మి(ఫైల్)

తగరపువలస: సంగివలస అనిల్ నీరుకొండ జనరల్ ఆసుపత్రిలో స్టాఫ్‌నర్స్‌గా పనిచేస్తున్న గొర్రెల లక్ష్మి(21) ఈ నెల 6న అదృశ్యమైంది. ఆమె తల్లి శనివారం భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేసింది. విజయనగరం జిల్లా గరివిడికి చెందిన నర్స్ లక్ష్మి ఈ నెల 6న తల్లికి ఫోన్ చేసి ఇంటికి వస్తున్నట్టు చెప్పింది. తరువాత కుమార్తె ఎంతకీ ఇంటికి రాకపోకపోవడంతో ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అయి ఉంది. దీనిపై తల్లి ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ జి.వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మళ్లీ వైఎస్సార్ సీపీదే విజయం

తగరపువలస: 2019 ఎన్నికల మాదిరిగా కలిసి పనిచేస్తే 2024లో కూడా వైఎస్సార్‌సీపీ మళ్లీ విజయం సాధిస్తుందని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శనివారం భీమిలి మండలం లక్ష్మీపురం పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ముందుగా శ్రీ అయ్యప్ప సేవా పీఠం వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. అనంతరం పంచాయతీలో రూ.80.26 లక్షలతో జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ కుళాయిల పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. లక్ష్మీపురం కూడలి నుంచి శ్మశానవాటిక వరకు రహదారి, నర్సరీల ద్వారా స్థానికులకు ఉపాధి, వంకాయల వారి కళ్లాలలో సీసీరోడ్లు, డ్రైనేజీలు, ఉపాధి హామీ పనుల పునరుద్ధరణ, సర్వే నంబర్ 53లో ఐదెకరాల సీలింగ్ ల్యాండ్‌కు పట్టాలు, ఇనాం భూములకు త్వరితగతిన పరిష్కారం తదితర సమస్యలు చెప్పగా సానుకూలంగా స్పందించారు. విశాఖ పరిపాలన రాజధాని కాబోతున్నందున భీమిలి కీలకంగా మారనుందని ముత్తంశెట్టి పేర్కొన్నారు. ఎవరూ భూములు అమ్ముకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సలహా మండలి జిల్లా చైర్మన్ దాట్ల పెదబాబు, భీమిలి ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, భీమిలి జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, భీమిలి వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, గ్రామ సచివాలయాల కన్వీనర్ సరగడ రఘునాథరెడ్డి, పంచాయతీ సీనియర్ నాయకులు గాడు తాతినాయుడు, కరుభుక్త వెంకటరమణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు జీవీ నారాయణ, మద్దిల వెంకటరమణ, కంటుభుక్త వెంకన్న, తుపాకుల అప్పలరాజు, వెంపాడ సూరిబాబు, కొల్లి కోటిరెడ్డి, పల్లా సన్యాసిరావు, భాగం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు